బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజీ: మంత్రి గంగుల



కరీంనగర్ సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు స్మరించుకుంటూ, ఆయన సేవలను భావితరాలకు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉజ్వల పార్కు ఎక్స్ రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించదగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయులను స్మరించుంటూ కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణ గర్వించదగ్గ గొప్ప వ్యక్తి, పదవులు ముఖ్యం కాదు తెలంగాణ ఆవిర్భావమే ముఖ్యమని, నా కోసం కాదు రేపటి భావితరం గొప్పగా జీవించాలని మంత్రి పదవిని తృణపాయంగా వదులుకున్న మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. 91 ఏళ్ల వయస్సులో కూడా తీవ్రమైన చలిలో ఢిల్లీలో తెలంగాణ ఆవిర్భావం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేయడం జరిగిందని మంత్రి గుర్తు చేసారు. మలి దశ ఉద్యమంలో కూడా ఆయన పాల్గొని, తెలంగాణ ఆవిర్భావాన్ని కూడా చూడకుండానే స్వర్గస్తులయ్యారని, తెలంగాణ ఆవిర్భావం కోసం విరోచితంగా కృషి చేసిన ఆయనకు సముచిత గౌరవాన్ని అందించే దిశగా జిల్లా కేంద్రంలో జిల్లా ముఖద్వారం ప్రారంభంలోని చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, నగర మేయర్ వై.సునీల్ రావు, కరీంనగర్ ఆర్డీఓ కె.మహేశ్వర్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చేనేత జౌళీ శాఖ ఏడీ సంపత్, సుడా చైర్మెన్ జీవీ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు. జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, అధ్యక్షులు మెతకు సత్యం, కార్పొరేటర్లు, బీసీ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడి టీచర్లు, ఆయాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చిన అంగన్వాడీ టీచర్స్

కామారెడ్డి జిల్లా సీఐటీయూ నాయకుల డిమాండ్



కామారెడ్డి / బాన్సువాడ (వాయిస్ టుడే): కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడీ టీచర్లకు మరియు హెల్పర్లల సమస్యలు పరిష్కారం చేయాలని గత 17 రోజులుగా సమ్మె చేస్తా ఉంటే ప్రభుత్వము కార్మికులపైన పోటీ కార్మికులను పెట్టి పని చేయిస్తూ అంగన్ వాడీ టీచర్లకు, హెల్పర్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని సీఐటీయూ కామారెడ్డి జిల్లా నాయకులు ఎండి. ఖలీల్ ఆరోపించారు,ప్రభుత్వం అంగన్ వాడీ, హెల్పర్లకు వ్యతిరేకంగా పనిచేస్తూ మరియు బాలిం తలకు, గర్భవతులకు, చిన్న పిల్లలకు సరైన సౌకర్యాలు అందించకుండా మోసంచేసే పద్ధతులను అవలంబిస్తున్నా రని, ఇది సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు, అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ యొక్క సమ్మెను చర్చల ద్వారా పరిష్కారం చేసి వారి యొక్క డిమాండ్లను ఒప్పుకొని తిరిగి వారిని విధుల్లోకి చేరి బాలింతలకు గర్భవ తులకు, పిల్లలకు, ప్రజలకు వారి సేవలు ఉపయోగపడేటట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని డిమాండ్ చేశారు,అధికార యంత్రాం గం కూడా అదే రూపంలో పనిచేయాలని,అలా చేయని పక్షం లో రాబోయే కాలంలో ప్రజల నుండి మరింత పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు వ్యతిరేకంగా అంగన్ వాడీ టీచర్లకు, హెల్పర్లకు అను కూలంగా పోరాటాలు నిర్వహిస్తామని సీఐటీయూ గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు,ఇంటింటికి తిరు గుతూ, ప్రచారం చేస్తున్న క్రమంలో పిల్లల తల్లిదండ్రులు, బాలింతలు గర్భవతులు,వారు అనేక అంశాలు టీచర్లకు, హెల్పర్లకు మద్దతుగా మాట్లాడుతూ. ఇప్పుడు పోటీగా పెట్టిన టువంటి ఐకెపి కార్మికులు గాని ఇతర సిబ్బంది గాని సరిగ్గా సెంటర్లు తీసి కూర్చుంటున్నారు,తప్పితే వంటలు చేస్తలేరు, పాలు, గుడ్లు ఇస్తలేరు,పిల్లలకు తీసుకెళ్ల లేరని, పిల్లలకు సేవలు చేస్తలేరని,బాలింతలు, గర్భవతులకు కూడా సేవలు చేస్తలేరని ఆయన ఆరోపించారు,వెంటనే అంగన్ వాడీ టీచ ర్లు, హెల్పర్ల సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్,సీఐటీయూ యూనియన్ కామారెడ్డి జిల్లా ఎండి. ఖలీల్, తాయ్యబాను, జమున, గం గమణి ,లక్ష్మి, రూప, రాజమణి, సువర్ణ, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఉన్నారు.

బీఎస్పీ జిల్లా స్పెషల్ ఇంచార్జ్‌గా కొండా భీమయ్యగౌడ్

కోదాడ/నడిగూడెం: సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా స్పెషల్ ఇంచార్జిగా, సూర్యాపేట జిల్లా నడిగూ డెం మండలం, బృందావనపురం గ్రామా నికి చెందిన కొండా భీమయ్య గౌడ్ ను నియమిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు కొండా భీమయ్య గౌడ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం తో గతం లో పార్టీ రాష్ట్ర ఈసీ మెంబెర్ గా నియమించి ఈరోజు జిల్లా స్పెషల్ ఇంచార్జి నియమించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్పీ కి, నా ఎన్నికకు సపోర్ట్ చేసిన పార్టీ జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా లో పార్టీ బలోపేతంకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, రాబోయే ఎన్నికలలో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యం గా ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు పోతానని ఆయన తెలిపారు.

డెంగ్యూ తో సీతానగరంలో బాలిక మృతి



మునగాల సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): మున గాల మండలం సీతానగరం గ్రామంలో డెంగ్యూ వ్యాధితో ఏడు సంవత్సరాల బాలిక మృతి చెందింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పుల్లూరి పరుశరాములు ,ఉమా దంపతులకు ఇద్దరు కుమార్తెలు కాగా చిన్న కుమార్తె హర్షి కు.. ఇటీవల తీవ్రమైన జ్వరం వచ్చింది తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం చౌటుప్పల్‌లో ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు .కాగా బుధవారం చికిత్స పొందుతూ మృతి మృతి చెందింది తల్లిదండ్రులు కూలి పని చేస్తూ అల్లరి ముద్దుగా సాదుకుంటున్న బాలిక మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదన చూపరులను కంట తడి పెట్టింది.రెక్కాడితే డొక్కాడని కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పిడుగుపాటుతో విగత జీవులుగా పడి ఉన్న మగ జీవాలు.. పిడుగుపాటుకు 15 మేకలు మృతి

కోదాడ/అనంతగిరి: సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): పిడుగుపాటుకు గురై 15 మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని వెంకట్రామపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జెనిగల రంగయ్య తమ మేకలను గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో మేతకు తీసుకెళ్లారు.ఈక్రమంలో వర్షం కురవడంతో చెట్టు క్రిందకు వెళ్లగా పిడుగు పడింది.దీంతో 15 మేకలు అక్కడికక్కడే మృతిచెందాయి. సుమారు రూ. 2 లక్షలమేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోతున్నారు.చనిపోయి విగతజీవులుగా పడివున్న మూగజీవాలను చూసి యజమాని కన్నీరు పెట్టడం పలువురిని కలిచివేసింది.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం : ఎస్ ఎఫ్ ఐ

సూర్యాపేట: సెప్టెంబర్27(వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి వైవి) భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాక్షి శ్రీ జూనియర్ కళాశాలలో భగత్ సింగ్ 116వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని తృణంగా ఇచ్చిన భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని ధైర్యవంతుడిని కీర్తించారు. భగత్ సింగ్ అనేక పుస్తకాలను అధ్యయనం చేశాడని గొప్ప అధ్యయనశీలి అని వారు కొనియాడారు. భగత్ సింగ్ జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. భగత్ సింగ్ పాఠ్యాంశాలను కేజీ టు పీజీ వరకు పాఠ్య పుస్తకా లలో ముద్రించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ సాక్షి శ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు తాళ్ల వినయ్, మనోహర్ ,వైభవ్, తేజ్ ,మౌనిక, మహేశ్వరి ,రమ్య ,స్వప్న ,శిల్పా ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నిరసనలను అనుమతించ ననడం కేటీఆర్ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం: ఖబర్దార్ కేటీఆర్

కోదాడ ,సెప్టెంబర్ 27(వాయిస్ టుడే ప్రతినిధి). టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు అక్రమ అరెస్ట్ పై తెలంగాణలో నిరసన ప్రదర్శ నలను అనుమతించనని కేటీఆర్ ప్రకటించడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, తక్షణమే ఉపసంహా రించుకోవాలని, తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విలేఖరులతో మాట్లాడుతూ అప్రజాస్వా మికంగా, కక్షపూరితంగా, నియంతృత్వంగా వ్యవహరించే ప్రభు త్వాలపై ప్రజలు దేశంలో ప్రాంతాలకు అతీతంగా నిరసనలు తెలియజేయడం కొత్తేమీ కాదని చెప్పారు. ఏపి ప్రభుత్వం ప్రతిపక్ష నేతను అణచి వేసే లక్ష్యంతో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా చేస్తున్న ప్రదర్శనలను రెండు పార్టీల మధ్య గొడవ అనడం కేటీఆర్ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శిం చారు. తెలంగాణలో టీడీపీ లేదంటూనే మరోప్రక్క నిరసన ప్రదర్శనలకు అనుమతి ఇవ్వన్నంటున్న కేటీఆర్ తన మానసిక స్థితి పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని హితువు చెప్పారు. కేటీ ఆర్ రాబోయే ఎన్నికల్లో కనుమరుగయ్యే తన పార్టీని కాపా డుకొనే ప్రయత్నాలు చేసుకోక అధికారం ఉంది కదాని పెట్రేగిపోతే ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఓటు బ్యాంకు రాజకీయ నాయకుల మాయమాటలకు మోసపోవద్దు

ఎన్నికల అప్పుడే ప్రజలు గుర్తుకొచ్చే నాయకులను నమ్మొద్దు

భవిష్యత్ తరాల బాగు కోసం పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడుని ఎన్నుకోవాలి

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, సెప్టెంబర్27 (వాయిస్ టుడే ప్రతినిధి): భవిష్యత్తు తరాల బాగు కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళ వారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ పట్టణానికి చెందిన 50 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే ప్రభుత్వ స్థలాలు పోడు భూములు పేదలకు పంపిణీ చేశామన్నారు పేదల సొంతింటి కల సహకారం కోసం డబల్ బెడ్ రూమ్ లతోపాటు, ఇళ్లస్థలాలు గృహ లక్ష్మీ పథకంతో ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేస్తుద న్నారు. గత పాలకులు పట్టాలు ఇచ్చినట్లు చెప్పి పబ్బాలు గడు పుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయా లు చేస్తూ నాయకులు తిరుగుతున్నారని విమర్శించారు గెలిచిన తర్వాత హైదరాబాదులో మకాం వేసి ఉం టారని ప్రజల సమస్యలను పట్టించుకోరు అన్నారు గత ప్రభుత్వాల కాలంలో సాధారణ వ్యక్తికి పని కావాలంటే దళారిని పట్టుకొని నాయకుని దగ్గరికి పోయే పరిస్థితి ఉండేదని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళారీ వ్యవస్థను రద్దుచేసి నేరుగా ప్రజలే అధికారుల వద్దకు పోయి పనులు చేయించుకుంటు న్నారన్నారు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతు న్నాయని పైసా లంచం లేకుండా పథకాలు అందిస్తు న్నామన్నారు. భవిష్యత్ తరాల బాగు కోసం ప్రజలు ఆలోచించి పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సాయి గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వ రరావు, కౌన్సిలర్ లు కల్లూరి పద్మజ, కాదిర్ పాష, వంటి పులి రమా శ్రీనివాస్, శిరీష శ్రవణ్, మేదర్ లలిత, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గౌడ గర్జన పోస్టర్ విడుదల

పరకాల (వాయిస్ టుడే): సంగెం మండలం కేంద్రంలో గౌడ గర్జన పోస్టర్ను ఉమ్మడి జిల్లా గౌడ జేఏసీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికులకు 10 లక్షల గౌడ బంధు పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 1న హనుమకొండలో తలపెట్టిన గౌడ గర్జనను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహసిల్ కార్యాలయాన్ని సందర్శించిన బాన్సువాడ ఆర్డిఓ

కామారెడ్డి/నసురుల్లాబాద్: వాయిస్ టుడే: నసురుల్లా బాద్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బాన్సువాడ ఆర్డిఓ భుజంగరావు బుధవారం సందర్శిం చారు, ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించడమే కాకుండా రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటర్ కార్డులు మంజూరు సవరణ ఫారం 6, 7, 8 తదితర వివరాల గురించి దరఖాస్తులు స్వీకరించాలని తాసిల్దార్ రాజుకు సూచించారు, రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రక్రియ చేపట్టినట్టు ఆర్డిఓ వెల్లడిం చారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు ఆర్ఐ హనుమాన్లు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

వినాయక నిమజ్జనంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సిరిపురం నాగప్రసాద్ దంపతులు



కరీంనగర్ సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కమాన్పూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం నాగప్రసాద్ గారు సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిమజ్జనానికి అవసరమయ్యే ప్రసాద్ అన్ని స్వామివారికి సమర్పించి ప్రసాద దాతగా నిలిచారు. ఈ సందర్భంగా సిరిపురం నాగప్రసాద్ గారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని, అవినీతిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ ప్రసాద్ గారి సతీమణి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి సిరిపురం లావణ్య, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బూస ప్రశాంత్, సంపత్, వంశీ, శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ద్వారకమయి గుడి వద్ద నిర్వహించిన వేలం పాటలో భారీ ధర పలికిన లడ్డు.

కామారెడ్డి జిల్లా/పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్),కుర్తి గేటు వద్ద గల శ్రీ సాయి ద్వారకామయి ఆశ్రమం వద్ద శ్రీ శ్రీ లక్ష్మి రమణ స్వామి వారి అధ్వర్యంలో గణపతి లడ్డు భారీ ధరకు పలికింది.బుధవారం నిర్వహించిన వేలం పాటలో కామారెడ్డికి చెందిన శ్రీమతి చెపురి వాణిశ్రీ,గణేష్ దంపతులు రూ.1లక్షా పదివేల రూపాయలకు భారీ ధరకు తొమ్మిది రోజులు నిత్యపూజలు అందుకున్న గణపతి లడ్డూను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీ సాయి బాబా ఆశీస్సులతో లడ్డూను సొంతం చేసుకున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు.మరియు గణపతి వద్దగల కలశం,సేపులను బాన్సువాడకు చెందిన ఎస్ఎస్ వైన్స్ యజమాని శ్రీమతి స్వప్న,శ్రీనివాస రావుకు అందజేయడం జరిగింది.అనంతరం శ్రీనివాస రావు దంపతులు మాట్లాడుతూ...శ్రీ సాయి ద్వారకామయి గుడి కొరకు రూ.1లక్ష రూపాయలను శ్రీ సాయి ద్వారకామయి దేవాలయం డెవలప్మెంట్ కోసం మరియు భక్తులు అధిక సంఖ్యలో వచ్చేటట్టు చూడాలని లైటింగ్ ఇతర పనులను చేయాలనే ఈ విరాలన్ని అందజేసినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవ సమితి కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో డెబ్బై మూడు వేల కోట్లు రూపాయలు వేసిన ఘనత కెసిఆర్ కు దక్కింది : కేటీఆర్

గంభీరావుపేట (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పలి అభివృద్ధి పనులకు స్థానిక మంత్రి కేటీఆర్ శంకు స్థాపనలు చేశారు. భారతదేశ చరిత్రలో రైతుల ఖాతాల్లో ఒకేసారి 73 వేల కోట్లు అని అన్నారు. రైతన్నలకు రైతు బీమా లాంటి కార్యక్రమాలను తెలం గాణలో తప్ప ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా అని కేటీఆర్ ప్రశ్నించారు. గంభీరావుపేట మండలంలోని నాలుగు గ్రామాలకు చెందిన 378 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగింది. నర్మాల, కోళ్లమద్ది, లింగన్నపేట, గంభీరావుపేట లకు సంబంధించిన లబ్ధిదారులకు స్టేజి పైకి పిలిచి పట్టాలు అందజేశారు. సీఎం కేసీఆర్ ఒక రైతు ఆని, ఒక రైతుగా ఆలోచించి రైతులకు రైతుబంధు మరియు రైతులకు రైతు బీమా పాలసీ చేయించడమే అందుకు తార్కానమని కేటీఆర్ పేర్కొన్నారు..

గంభీరావుపేట మండలాన్ని మున్సిపాలిటీగా చేస్తాము: హామీ ఇచ్చిన కేటీఆర్

గంభీరావుపేట సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తొమ్మిది ఎండలో గంభీరావుపేట నుపేట మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. కేజీ టు పీజీ క్యాంపస్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశామని అదేవిధంగా లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో ఉన్న హై లెవెల్ వంతెనకు పదముడు కోట్ల రూపాయల యాభై లక్షలతో శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన వర్షాకాలం వచ్చేసరికి ప్రజలకు అందు బాటులోకి తెస్తామని మంత్రి తెలిపారు. మండలంలోని నర్మాల వద్ద హై లెవెల్ రెండు వంతెనలను నిర్మిస్తామని మంత్రి కేటీఆర్ తెలియజేశారు. కొద్ది సంవత్సరాల క్రితం మున్సిపాలిటీగా ఉన్న గంభీరావుపేట ను తిరిగి మునిసిపాలిటీగా చేస్తామని హర్షధ్యానాల మధ్య తెలియజేశారు. కార్యక్రమంలో గంభీరావుపేట సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు సభ అధ్యక్షత వహించగా జడ్పీ చైర్ పర్సన్ యాల కొండ అరుణ రాఘవ రెడ్డి, టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య ,జిల్లా రైతుబంధు చైర్మన్ గడ్డం నరసయ్య, సేస్ చైర్మన్ కాల రామారావు, కలెక్టర్ జయంతి ఉప కలెక్టర్ గంగయ్య, ఎమ్మార్వో లగిశెట్టి భూపతి, ఎంపీడీవో శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వెంకట్రామపురంలో అన్నదానం నిర్వహించిన సామాజిక కార్యకర్త

కోదాడ /నడిగూడెం: సెప్టెంబర్ 27(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మం డలం వెంకట్రామపురం (పెరిక గుడెం)లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి మంగళ వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మొలుగురి నవీన్, మహేష్, వినోద్, కృష్ణ, అభిలష్ వెంకటేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ /సెప్టెంబర్:27 (వాయిస్ టుడే ప్రతినిధి): మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురంలో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి గారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆత్మీయ కలయిక...

వరంగల్ (వాయిస్ టుడే): రిటైర్డ్ డిఈ,సీనియర్ నాయకులు బస్వరాజు పెద్ద కుమార్ నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తేనేటి విందుకు హాజరై ఆత్మీయంగా కాసేపు పార్టీ కార్యక్రమాలు అభివృద్ధి పనులు సంబంధించిన విషయాలు ముచ్చటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు బస్వరాజు చిన్న కుమార్,బస్వరాజు శిరీష శ్రీమాన్,డాక్టర్ నర్సింగ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు